# అపాయం-ఉపాయం

(బాల కథలు)

డా॥ వాసా ప్రభావతి



# APAYAM - UPAYAM

(Children Stories)

By

**Dr. VAASA PRABHAVATHI**

© With the writer

Cover Design &

| | | |
|---|---|---|
| Inside Illustrations | : | Bali |
| First Edition | : | August 2015 |
| Price | : | Rs. 50/- |
| Published by | : | **Vasa Prabhavathy**<br>Vasa Prachuranalu<br>16-10-27/144, Municipal Colony<br>Malakpet, Hyderabad-500 036<br>Cell : 9849178196 |
| Copies available at | : | **Available in all leading Book shops** |
| DTP | : | **Manu Graphics**<br>Chikkadpally, Hyderabad - 500 020<br>Cell : 93 93 83 40 50 |
| Printed at | : | **Venu Graphics**<br>Opp: Fever Hospital lane<br>Nallakunta, Hyderabad - 500 020<br>Cell : 9246332717 |

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | కోడి గర్వం | 14 |
| 2. | బాతులు-నక్క | 16 |
| 3. | ఉడత-కుందేలు | 19 |
| 4. | అవసరం నేర్పిన సాహసం | 23 |
| 5. | రామన్న ఉపాయం | 26 |
| 6. | దురాశ పనికిరాదు | 30 |
| 7. | సత్యం-రాజు | 34 |
| 8. | సూర్యం-చంద్రం | 37 |
| 9. | విజయం సాధించిన స్నేహితులు | 41 |
| 10. | అన్నదమ్ముల తెలివి | 45 |
| 11. | గోపాలం ఇప్పుడు మంచి పిల్లవాడు | 49 |
| 12. | ఒంటి కన్ను రాక్షసుడు | 53 |
| 13. | ఒంటికొమ్ము రాక్షసుడు | 58 |
| 14. | మూడు కళ్ళ రాక్షసుడు | 62 |
| 15. | రెక్కల రాక్షసుడు | 66 |


గోడి
గవ్వాం

రంగపురం అనే గ్రామంలో వీరన్న అనే రైతు ఉండేవాడు. అతను తన పొలంలో కూరగాయలు పండించేవాడు. వాటిని సంతలో అమ్మేవాడు. ఆ వచ్చిన డబ్బుతో భార్యాపిల్లలతో సుఖంగా కాపురం చేసుకుంటున్నాడు.

అతను ఒక కుక్కను, ఒక కోడిపుంజును పెంచేవాడు. కుక్క ఇంటిని జాగ్రత్తగా కాపలా కాస్తూ విశ్వాసంగా ఉండేది. కోడిపుంజుమాత్రం చాలా గర్వంగా ఉండేది.

తెల్లవారకముందే ఇల్లెక్కి కూచుని "కొక్కరోకో" అంటూ రోజూ వేళతప్పకుండా కూసేది. తన కూత విని అందరూ లేస్తున్నారని తాను లేకపోతే పల్లె జనం నిద్ర లేవరని చాలా గర్వపడేది. పైగా కుక్కని చూసి హేళన చేసేది. "నువ్వు నేల మీదే తిరగగలవు! నేను చూడు ఇల్లు ఎక్కి ఎలా కూయగలనో?" అనేది.

కుక్క నవ్వుకుని వెళ్ళిపోయింది.

ఒకరోజు రాత్రి ఆ రైతు వీరన్న ఇంటికి దొంగలు వచ్చారు. కుక్క అరుస్తూ వారి వెంటబడింది. కుక్క అరుపులకు వీరన్న, భార్య, పిల్లలు లేచారు. అంతేకాదు ఊరిడి మంది లేచారు. కోడి భయంతో బుట్టకింద దాక్కుంది.

కుక్క వెంట పడటంతో దొంగలు తోకముడిచి పరుగు పెట్టారు. పోతూ, పోతూ చేతికి అందిన కోడిపుంజును సంచిలో కుక్కి పరుగు లంకించుకున్నారు. అది చూసిన కుక్క వారి వెంట పడింది. వారు భయంతో కోడిపుంజును వదిలి పరుగెత్తారు.

అంతలో జనం వచ్చి దొంగల్ని పట్టుకున్నారు. కుక్క కోడి పుంజుతో ఇంటికి తిరిగి వచ్చింది.

అందరూ కుక్క సాహసానికి, తెలివికి మెచ్చుకున్నారు. కోడిపుంజు సిగ్గుతో తలవంచుకుంది.

చూసారా పిల్లలూ! ఎప్పుడు ఎవరికి గర్వం పనికిరాదు. గర్వం ఉన్న వారికి ఓటమి తప్పదు.

★


బాతులు-
నక్క

**ఒ**క వూరి చివర పెద్ద చెరువు వుంది. ఉదయం సాయంకాలం తెల్లని బాతులు గుంపులు, గుంపులుగా ఆ చెరువు దగ్గరకు వచ్చేవి. రెక్కలు విప్పి, తలలు, ముక్కులు నీళ్ళలో ముంచి స్నానాలు చేసేవి. ఆనందంగా చెరువు నీళ్ళలో ఈదుతూ తిరిగేవి. చెరువు నీళ్ళలోని చేపల్ని ముక్కులతో పొడిచి పట్టుకుని తింటూ ఎంతో సందడి చేసేవి.

ఆ చెరువులో ఒక నావ. గట్టుదగ్గర ఒక రాటకి కట్టేసి ఉండేది. బాతుల్ని చూడడానికి, చెరువులోని నావలో తిరగడానికి పిల్లలు, పెద్దలు ఎందరో వచ్చేవారు. బాతుల్ని సంతోషంగా చూస్తూ చెరువులో దిగి స్నానాలు చేసేవారు. ఈత ఈదేవారు. నావలో చెరువంతా తిరిగి వచ్చి, నావను ఆ రాటకు కట్టి వెళ్ళిపోయేవారు.

ఒక రోజు ఓ నక్క అటుగా వెడుతూ బాతుల గుంపును చూసింది. దాని కళ్ళు కుట్టాయి. వాటిని మచ్చిక చేసుకుని రోజుకో బాతును చంపుకుతింటే సంవత్సరం తిండికి లోటుండదనుకుంది. అది ఉదయం, సాయంకాలం లేత సూర్యకాంతిలో బాతులు మిలమిల మెరిసిపోతున్నాయి.

బాతులు గట్టుకు దగ్గరగా నీళ్ళపై ఈదుతున్నాయి. నక్క వాటికి దగ్గరగా వెళ్ళింది. "బాగున్నారా! బాతు చెల్లెళ్ళూ! అంటు పలకరించింది. నిన్నెప్పుడు మేము చూడలేదు. మాకు నీలాటి అక్కలు లేరు. పో..పో.."అంటూ ముందుకు నీళ్ళలోకి వెళ్ళిపోయాయి.

అప్పుడు అందులో అనుభవమున్న ఒక పెద్ద బాతు మిగిలిన వాటిని హెచ్చరించింది.

"ఇదిగో చెల్లెళ్ళూ! నక్క మాయలాడి. దాని మాట నమ్మకండి. అది మనకు శత్రువు? మనల్ని మోసం చేసి చంపుకు తినేస్తుంది. జాగ్రత్త" అంటూ హెచ్చరించింది.

"నిజమే! మనం నక్క మోసంలో పడకూడదు. జాగ్రత్తగా ఉందాం!" అన్నాయి. అయినా నక్క రోజూ బాతుల దగ్గరకు వచ్చి పలకరిస్తూనే ఉంది. పక్కనే వున్న నావ ఎక్కి "మిమ్మల్ని కూడా తప్పుతా! రండి" అంటూ బాతుల్ని ప్రేమగా పిలిచింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Apayam+Upayam**

* * *